A
అడల్ట్స్ ఓన్లీ!

# సీక్రెట్ అర

-దూరి వెంకటరావు


రాత్రి పదకొం( వుతోంది.

మంచం మీద అ( ఇటు దొర్లుతున్నాడు నిరంజన్. ఎంత ప్రయ( ంచినా అతడికి ద్రరావడం లేదు. లేచి సిగరెట్టు వెలిగించుకున్నాడు. అయినా మనసుకు స్వాంతన లగడం లేదు.

ఉన్నట్లుండి ప్రక్క గ( లోకి చూసాడు.

హాయిగా నిద్రపోతోం హారిక.

చంద్రబింబంలా వెలి పోతున్న ఆమె మోవ ముందు బెడ్‌లైటు వెలవెల తోంది. రూపంతోపాటు ఆమె వర్చస్సు అపురూపమే. ాలు, తేనె కలిపి తయా చేసిన రంగును ఆ రమణీమ కోసం ప్రత్యేకంగా సృష్టికర్త సృష్టించినట్లుంది. ఫ్యా గాలికి పైట స్థాన



భ్రంశం చెందినా గమనించే స్థితిలో లేదామె. పిక్కలు దాటిన ఆమె చుక్కల చీర మరింత ముందుకుపోవడానికి విశ్వప్రయత్నం చేస్తోంది.

భార్యను ఆ భంగిమలో చూసేసరికి నిరంజన్‌కు మతిపోయింది.

కోరికతో శరీరం దహించుకుపోసాగింది. ఇక నిలువలేక ఆమెను సమీపించి తన పెదవులతో ఆమె అధరాలను అందుకోబోయాడు.

అంతలోనే ఏదో గుర్తుకొచ్చి ఆ ప్రయత్నం విరమించాడు.

కోరిక కాలుతున్నా మనసు పీకుతున్నా అవకాశం తనదే అయినా ఇచ్చిన మాట కోసం నిగ్రహించుకోక తప్పలేదు.

నిరంజన్ హారికను పెళ్ళాడి నిండా ఏడాది అవలేదు. సాఫీగా సాగిపోతున్న వారి సంసారంలో అతడి గతం కారు చిచ్చైంది.

ఒకే కప్పుక్రింద కాపురముంటున్నా కలుసుకోవడం లేదు. మనసు విప్పి మాట్లాడుకోవడం లేదు.

★★★

ఆవేళ ఇన్‌స్పెక్షన్ వుందని చెప్పి పెందలాడే ఆఫీసుకెళ్ళాడు నిరంజన్.

ఒంటరిగావున్న హారికకేమీ తోచడం లేదు. వారపత్రిక తీసింది. చదవబుద్ధి కాలేదు. టి.వి ఆన్ చేసి చానల్స్ తిప్పింది ,ఊహు..ఏ ప్రోగ్రాం మీద మనసు లగ్నం కావడం లేదు. ఇక లాభం లేదనుకుని ఇల్లు సర్దడంలో లీనమైంది.

బుక్ షెల్ఫు బూజు దులుపుతూ వుండగా జారిపడిందో ఫోటో.

అది చూసి నిశ్చేష్టురాలైంది హారిక.

తన భర్త పరాయి స్త్రీతో శృంగారభంగిమలో వున్న చిత్రమది.

ఆ క్షణం వరకు ఎంతో ఉన్నతంగా ఊహించుకున్న తన మగడి నైజం ఇదన్నమాట.

ఉక్రోషంతో ఊగిపోయింది హారిక.

ఆఫీసు నుండి అతడు రావడంతోనే ఫోటో అతడి ముఖాన కొట్టింది.

చిత్రం చూసి అవాక్కైపోయాడు నిరంజన్.

ఆ ఫోటో ఎవరికంటా పడకూడదని ఇన్నాళ్ళూ ఎన్నో తంటాలు పడ్డాడు. పెళ్ళయిన తర్వాత దానిని తగులబెట్టెయ్యాలనుకున్నాడు.

అలా అనుకుంటూనే తాత్సారం చేసాడు. అది ఈరోజు హఠాత్తుగా బయటపడి తన నడవడికను ప్రశ్నిస్తోంది.

కాస్సేపటికి కోలుకుని గొంతు విప్పాడు.

అయిష్టంగానే శ్రోతయింది హారిక.

నిరంజన్ వైజాగులో పని చేసేటప్పుడు నీరజతో పరిచయమైంది. ఆమె ఒక స్టార్ హోటల్లో రిసెప్షనిస్టు. పద్దెనిమిదేళ్ల పరువంలో పిటపిటలాడుతూ పంచదార చిలకలా ఉంటుంది.

మొదటి చూపులోనే అతడు ఆమె అందానికి బందీ అయ్యాడు. ఆమె కూడా అతడిపట్ల ఆకర్షితురాలు కావడంతో వారి ప్రేమ మూడు పువ్వులు ఆరుకాయల్లా పరిఢవిల్లింది.


సెలవుదినాల్లో నీరజకు డ్యూటీ ఉన్నదీ లేనిదీ ఫోన్ చేసి తెలుసుకుని ఆమె రూముకెళ్ళేవాడు నిరం

జన్. గదిలో కాస్సేపు ముచ్చటలాడుకుని ఏ సిని మాకో షికారుకో బయల్దే రడం వాళ్ళ అలవాటు.

ఆ రోజు ఆదివారం.

రాత్రి ఎనిమిదింటి వరకు బీచ్‌లో గడిపి ఆ తర్వాత హోటల్లో సుష్టుగా తిని రెండో ఆట కెళదామని ప్రోగ్రాం ప్లాన్ చేసాడు నిరంజన్.

అతడి కోరిక మేరకు సింగారించుకుని చీర కోసం బీరువా తెరచింది నీరజ.




''ఎన్నిమార్లు అడిగినా ఆ సీక్రెట్ అరలో ఏమున్నాయెూ చూపించావుకాద '' నిష్ఠూరంగా పలికాడు ని జన్.

''అది నా పర్సనల్ విషయ అని చెప్పాను కదా!'' నవ్వు ా అన్నది నీరజ.

''నువ్వే నా పర్సన్ అయిన ుడు ఇంకా పర్సనలేంటి'' అన్నాడు ఆమె నడ ం చుట్టూ చేయి వేస్తూ.

''సారీ నిరంజన్ ఆ సీక్రెట్ రని మాత్రం తెరవమని బలవంతం చెయ్యకు'' ం ది నీరజ.


''వీటిల్లో నాకు ఏ చీర బాగ ుటుందో చెప్పు'' ఒక్కో చీర బయటకు లాగింది ్రజ.

''ఈ ఊదారంగు స్పన్ పా స్టర్ చీర నీవంటికి సరిగ్గా సూటవుతుంది. బొ క్రిందకి కట్టి మ్యాచింగ్ జాకెట్టు వేస్కో'' స హో ఇచ్చాడు నిరంజన్.

అతడి అభిరుచి మేరకు చీ బొడ్డు క్రిందకు జార్చి కట్టుకుంది నీరజ.

''యూ ఆర్ సో ఫైన్ టు '' బుగ్గమీద చిటికేసి దగ్గరకు లాక్కుంటూ అన డు నిరంజన్.

వాళ్ళలా మాట్లాడుకుంటు వుండగా ఫోను మ్రోగింది.




రిసీవరు అందుకుంది నీరజ.

''పానకంలో పుడకలా మేనేజరు ఇప్పుడే పిలవాలా? ఏదో అర్జంటు పనుందట..వెళ్ళిరానా డియర్'' పర్మిషన్ అడిగింది నీరజ.

''ఊ....తల అమ్ముకున్నాకా తప్పుతుందా?.. వెళ్ళిరా'' గ్రీన్ సిగ్నలిచ్చాడు నిరంజన్.

''అరగంటలో వచ్చేస్తాను. అంతవరకు నువ్విక్కడే ఉండాలిసుమా'' కళ్ళతోనే కండిషను పెట్టింది నీరజ.

''ఓకే'' అంటూ రిలాక్స్‌డ్‌గా సోఫాలో వెనక్కి చారగిలబడ్డాడు నిరంజన్.


వ్యానిటీ బ్యాగు అందుకుని హడావిడిగా వెళ్ళిపోయింది నీరజ.

ఆమె అలా వెళుతూ వుంటే ఆకాశంలో నక్షత్రం మెరుస్తున్నట్లనిపించింది.

నీరజ తిరిగొచ్చేంతవరకు గదిలో ఏం చేయాలో తెలీడం లేదు నిరంజన్‌కి.

ఉన్నట్లుండి అతడి దృష్టి టీపాయి మీద పడింది.

మేనేజరు పిలిచాడన్న సందడిలో అలమారా కీస్ మరచిపోయి వెళ్లిపోయిందన్న






మాట. అంతలోనే అతడికి సీక్రెట్ అర గుర్తుకొచ్చింది. ఇదీ ఒకందుకు మంచిదే అనుకుని బీరువా తాళం తీసి సీక్రెట్ అర తెరిచాడు.

అందులో రెండు మూడు బ్యాంకు టర్మ్ డిపాజిట్ బాండ్లు, ఓ ఫోటో లభించాయి.

ఫోటో చూసి నివ్వెరపోయాడు నిరంజన్.

నీరజ మరో పురుషుడి కౌగిట్లో నలుగుతున్న చిత్రమది. పైగా అతడెవరో కాదు. తన బాస్ ప్రభుదాస్. దానిని చూడగానే ఆమె కింకా ఎంతమందితో సంబంధం వుందో అనుకున్నాడు. ఆ రోజు లగాయితూ నీరజను తప్పుకు తిరగ సాగాడు.

తర్వాత బదిలీ చేయించుకుని ఈ ఊరొచ్చాడు. వస్తూనే బుద్ధిగా పెద్దలు కుదిర్చిన సంబంధాన్ని చేసుకుని హారికను తన జీవితంలోకి ఆహ్వానించాడు.

★★★

ఫోటో చూసి నివ్వెరపోయాడు నిరంజన్. నీరజ మరో పురుషుడి కౌగిట్లో నలుగుతున్న చిత్రమది. పైగా అతడెవరో కాదు. తన బాస్ ప్రభుదాస్. దానిని చూడగానే ఆమె కింకా ఎంతమందితో సంబంధం వుందో అనుకున్నాడు. ఆ రోజు లగాయితూ నీరజను తప్పుకు తిరగసాగాడు.

నిరంజన్ మాటల మీద హారికకు నమ్మకం కుదర్లేదు. కాకమ్మ కథలు చెప్పవద్దంది. మాయమాటలు చెప్పి మభ్యపెట్టవద్దంది.

''నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నా నువ్వు విశ్వసించడం లేదు. ఏదో ఒక రోజు నా నిజాయితీ నీకర్థమౌతుంది. నన్ను నువ్వు మనసారా కోరుకునేంత వరకు నిన్ను తాకనైనా తాకను'' వాగ్దానం చేసాడు నిరంజన్.

ఆ మాట కోసమే శరీరం కోరికతో నిప్పులా కాలిపోతున్నా నిగ్రహాన్ని పాటించాడు.

రోజులు దొర్లుతున్నాయి

వారాలు గడుస్తున్నాయి.

నెలలు నిండుతున్నాయి.

ఎన్నెన్నో మధుర రాత్రులు నిస్తేజంగా కరిగిపోతున్నాయి.

భార్యకు తనపై ఎలా నమ్మకం కలిగించాలో తెలియడం లేదు.

''ఆఫీసు పనిమీద క్యాంపు వెళుతున్నాను. తిరిగొచ్చేటప్పటికి పది రోజులు పడుతుంది. హైదరాబాదు చూడలేదన్నావు కదా వస్తే నువ్వూ రా'' అన్నాడు నిరంజన్.

అతడితో బయల్దేరడానికి హారిక ముందు అయిష్టత వ్యక్తం చేసినా ఆ తర్వాత వెళ్ళడానికే నిశ్చయించుకుంది

ఒంటరిగా హౌస్ అరెస్ట్ అయ్యేకంటే భాగ్యనగరం చూసిరావడమే మేలనిపించింది.

నిరంజన్ దంపతులు హైదరాబాదులో దిగుతూనే హోటల్లో బస చేసారు.

రాత్రిళ్ళు రెండు బెడ్లు అవసరమౌతాయి గనక డబుల్ రూము తీసాడు నిరంజన్.



మరునాడు ఆఫీసు నుంచి తొందరగా వచ్చేసి భార్యని ఆటోలో చార్మినార్, గోల్కొండ తిప్పి తీసుకొచ్చాడు.

హారిక కట్టుకున్న వాడి మీద కంటే సైట్ సీయింగ్ మీదే ఎక్కువ మక్కువ కనపరిచింది.

చోటు మారినా ఆమె తీరు మారనందుకు లోలోపల నొచ్చుకున్నాడు నిరంజన్.

జీవితంలో తెలియక చేసిన ఒకే ఒక పొరపాటుకు ఇంత పెద్ద శిక్ష అనుభవించవలసి వస్తుందని ఎన్నడూ ఊహించలేదు.

ఆ రాత్రి ఉన్నట్లుండి హారికకు మెలకువ వచ్చింది.

బెడ్‌మీద నిరంజన్ లేడు.

గది తలుపులు వారగా వేసున్నాయి.

వరండాలో ఓ ఆడ మగ మాట్లాడుకుంటున్నట్లు గమనించింది.

వారిలో మగ కంఠం నిరంజన్‌ది కావడంతో ఆదుర్దాగా తలుపు సందులోంచి చూసింది.

తన పెనిమిటితో మాట్లాడుతున్న వనిత ఫోటోలోని నీరజ కావడంతో వళ్ళు మండిపోయింది. పెళ్ళైనా ఇంకా ఆమెతో సంబంధాలు కొనసాగిస్తున్నాడన్న మాట అనుకుంది.

అయితే వారి సంభాషణలో ఎక్కడా సరసం కానరావడం లేదు.

ఉత్సుకతతో చెవుల్ని తలుపులకు తగిలించింది.

''నన్ను ప్రేమించి వేరొకరిని పెళ్ళాడటం నీకు న్యాయమా?'' అని అడిగింది నీరజ.

''నిన్ను పెళ్ళి చేసుకోవాలనే అనుకున్నాను. కాని'' అంటూ ఆగాడు నిరంజన్.

''అవసరం తీరిపోయింది కదా అందుకని నామీద వెగటు పుట్టి ఉంటుంది'' అంది నీరజ కోపంగా.

''అదేం కాదు''

''ఇంకేంటి?''

''చెబితే నువ్వు బాధపడతావు''

''అక్ఖర్లేదు నువ్వేం చెప్పొద్దు. ఒక విషయం మాత్రం గుర్తుంచుకో. మనం కలిసి తీయించుకున్న ఫోటోలు నా దగ్గరున్నాయి. వాటిని కోర్టులో పెడితే నీగతేమౌతుందో ఆలోచించుకో'' ఉద్వేగంతో అన్నది నీరజ.

''నిరభ్యంతరంగా ఆ పని చెయ్యవచ్చు. ఈ వ్యవహారంలో నాతోపాటు మా బాస్ ప్రభుదాస్‌కి కూడా ఎంత భాగముందో కోర్టులోనే తేలిపోతుంది''

నిరంజన్ మాటలకు ఖంగుతిన్నది నీరజ.

''నంగనాచి కబుర్లు కట్టిపెట్టి నీ దారిన నువ్వెళ్ళు. నువ్వు, ప్రభుదాస్ కలిసి తీయించుకున్న ఫోటో నా దగ్గరుంది. నువ్వు నన్నేం చేయలేవు'' అన్నాడు నిరంజన్.

''సీక్రెట్ అరలో దాచిన ఆ ఫోటోని ఎత్తుకెళ్ళడమే కాకుండా దాని సంగతి బయటపెడతానంటూ బెదిరిస్తున్నావన్నమాట. సరే, యాభైవేలు ఇవ్వు. ఇప్పుడు లేకపోతే రేపు మీ ఇంటికొస్తాను. ఆ తర్వాత ఇంకెప్పుడు నీ ఊసుకు రాను''

''పైసా ఇవ్వను. నీ ఇష్టమొచ్చినట్లు చేస్కో'' ఖండితంగా బదులిచ్చాడు నిరంజన్.

''హుం'' విసురుగా వెళ్ళిపోయింది నీరజ.

వారి సంభాషణ చెవులారా విన్న మీదట భర్త నిజాయితీని శంకించినందుకు ఎంతగానో బాధపడింది హారిక.

భర్తలోనికి రాగానే ''క్షమించండి మిమ్మల్ని పొరపాటుగా అర్థం చేసుకున్నాను'' అంటూ అతడిని బలంగా వాటేసుకుంది.

ఆమె మాటలు అతడికి ఆశ్చర్యాన్ని కలిగించినా మాటలతో సమయం వృధా చేయడమిష్టం లేక వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు నిరంజన్.

★